శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## పొన్నమాను ఉత్సవంలో ఆత్మారామస్వామి



**సంగం జూన్ 6 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పొన్నమాను ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆత్మారామస్వామి వారు పొన్నమాను ఉత్సవంలో శ్రీకృష్ణుడుగా భక్తులకు గోపికలతో దర్శనమిచ్చారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరవశించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు చెవల శీనయ్య, చెవల రాధయ్య, కందుకూరు రాధయ్య, ఉడతా వెంకటరమణయ్య, ఉడతా వెంకటేశ్వర్లు, ఉడతామధు, బత్తిన వెంకటేశ్వర్లు, చేవూరు రమణయ్య, కీర్తిశేషులు చేవూరు శ్రీనివాసులు, బైనబోయిన రమణయ్య, కందుకూరు శ్రీనివాసులు, బైనబోయిన గోపాలయ్య, బైన బోయిన శ్రీనివాసులు, జీనిగల గోపాలయ్య, బైన బోయిన రాజగోపాల్ వ్యవహరించారు. బ్రాహ్మణ కాక వారిచే కోలాటం ప్రజల్ని ఆకట్టుకుంది. బాణాసంచిన పెద్దఎత్తున కాల్చారు.

## స్కానింగు సెంటర్ల తనిఖీ



**నెల్లూరు జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం** పలు స్కానింగు సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖా సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం నగరంలోని సెయింట్ జోసెఫ్, శ్రీనివాస స్కాన్ సెంటర్, శ్రీసత్య డయాగ్నోస్టిక్స్, వేద ఆసుపత్రులను జిల్లా పీసీ, పీఎన్‌డిటీ ప్రోగ్రాం అధికారులు బి.శ్రీనివాసులరావు, డెమో కె.కనకరత్నం, డిప్యూటీ డెమోలు తనిఖీలు నిర్వహించారు. పీసీ, పిఎన్‌డిటీ చట్టం కింద నిర్వహించాల్సిన రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్య నేరమని, ఆ పరీక్షలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్ధిష్ట ఫామ్-ఎఫ్‌లను ప్రతినెలా పోర్టల్‌లో ఆన్‌లైన్ చేసి నివేదికలను డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ప్రతినెల 5వ తారీఖులోపు అందించాలని సూచించారు.

## డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ



**నెల్లూరు జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.వెంకటప్రసాద్ నగరంలోని నాయుడు వీధిలో పాత చెక్‌పోస్టు వద్ద ఉన్న యుపిసి, పిసిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ భారత్ ఐడీ ఈ కేస్ ఫార్మసి స్టోర్స్‌ను తనిఖీ చేసి, అక్కడ రికార్డులను పరిశీలించారు. అనంతరం వెంకటప్రసాద్ మాట్లాడుతూ సమయం అయిపోవస్తున్న మందులను గుర్తించి వాటిని కాలం చెల్లేదాక ఉంచకుండా త్వరితగతిన వాటిని వాడేలా చూడాలని అక్కడ సిబ్బందికి సూచించారు. ఎప్పటిఎప్పుడు ఏరోజుటి కారోజు మందులను వివరాలను రికార్డుల్లో పొందుపరచాలని డీఎంహెచ్‌ఓ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్6, ప్రభాతవార్త** ఆరు సంవత్సరాలలోపు ప్రత్యేక అవసరతలు గల పిల్లలను 100 శాతం గుర్తించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సర్వశిక్ష అభి యాన్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులతో, డిఎంహెచ్వో, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం అధికారులతో కలెక్టర్ ప్రత్యేక అవసరతలు గల పిల్లలకు అందించవలసిన సేవలను గుర్తించి మంగళవారం చర్చించారు. వీరిని గుర్తించడానికి అంగన్వాడీ, వెల్ఫేర్ అసిస్టెంట్లు సహకారం తీసుకోవాలని సూచించారు. అలాగే 6-18సంవత్సరాల లోపు పిల్లలుసంబంధించిన డెటా అందుబాటులో ఉందని, అయితే ఇంకా ఎవరైన మిగిలిఉంటే వారిని కూడా గుర్తించాల న్నారు. పాఠశాలలకు వెళ్లలేని వారిని గుర్తించి ఇంటివద్దనే మంచి పోషకాహారం, విద్య అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో పని చేస్తున్న చిన్నపిల్లల వైద్యులు వారికి అవసరమైన పోషకా హారం సూచించి ప్రభుత్వ పరంగా మంచి ఆహారం అందే విధంగా సంబంధిత అధికారులకు సూచిం చారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం సర్వశిక్షా అభియాన్ ఎన్‌ఆర్ హెచ్‌ఎం నిధులు సక్రమంగా విని యోగించాలన్నారు. ఈ సమావేశంలో సర్వశిక్షా అభియాన్ పిడి ఉషారాణి, ఐసిడిఎస్ పిడి సౌజన్య, డిఈఓ గంగాభవాని, డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్, విభిన్న ప్రతిభా వంతుల శాఖ ఎడి అలీ, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సతీష్‌బాబు, రెడ్‌క్రాస్ సెక్రటరీ మస్తానయ్య డాక్టర్లు పాల్గొన్నారు.

## యువతకు శిక్షణ ఇచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించండి




నెల్లూరు కార్పొరేషన్, జూన్6, ప్రభాతవార్త మార్కెట్లో డిమాండ్ ఉన్న వృత్తి నైపుణ్య కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులకు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్‌లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న వృత్తి నైపుణ్య కోర్సులపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపయోగపడే వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఏసీ, ఫ్రిడ్జ్ మెకానిక్, ప్లంబింగ్, డ్రైవింగ్, జేసీబీ, క్రేన్ ఆపరేటింగ్, పెయింటింగ్, మొదలైన కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న 10డెవలప్మెంట్ హబ్‌లలో ఈ కోర్సులను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తొలుత జిల్లా స్కిల్‌డెవలప్మెంట్ హబ్‌లో చేపడుతున్న శిక్షణా కార్యక్రమాలు, యువతకు కల్పించిన ఉద్యోగఅవకాశాలు మొదలైన విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వినీల్ కుమార్, డిఆర్‌డిఏ పీడీ సాంబశివారెడ్డి, గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి, జేఈవో భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 10న డయల్‌యువర్ డిఎం కార్యక్రమం

నెల్లూరు, జూన్6 ప్రభాతవార్త-విద్య ఈనెల 10న(శనివారం) తమ పరిధిలోని ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి డయల్‌యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఏపిఎస్ ఆర్టీసీ నెలూర్లు-1 డిపో మేనేజర్ మురళీకృష్ణ మంగళవారం ఒ ప్రకటనలో తెలిపారు. నెల్లూరు-1 డిపో పరిధిలో బస్సుల నిర్వహణ, రూట్లలో మార్పులు, సమయపాలన, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై ప్రయాణీకులు 9959225641 కు కాల్ చేసి తెలియజేయవచ్చన్నారు. ఆయా సమస్యలను తక్షణం పరిష్కరించటం జరుగుతుందన్నారు.

## ఏనుగు వాహనంపై ప్రసన్న వెంకటేశ్వరస్వామి



బుచ్చి జూన్ 6 ప్రభాతవార్త విడవలూరు మండ లంలోని అలగానిపాడు గ్రామంలో వెలసియున్న శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా స్వామిఅమ్మవార్లకు కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణం అనంతరం ఏనుగు వా హన ఉత్సవం లో స్వామి వారు భక్తులకు దర్శన మిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా యాదవ్‌సంఘం వారు వ్యవహారించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్6, ప్రభాతవార్త** జిల్లాలో మంజూరైన సాగునీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్ల కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌తో కలిసి జిల్లాలో మంజూరైన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమశిల హైలెవల్ లిఫ్ట్ కెనాల్ ఫేజ్ 1, ఫేజ్2 ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వ, డి కేటి, చుక్కల భూముల భూసేకరణ ప్రక్రియపై నిర్ధిష్టమైన గడువును నిర్ధారించుకుని ఆ గడువులోగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ సంబంధిత ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్‌ఈ హరినారాయణరెడ్డి, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర రావు, తెలుగుగంగప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ప్రజాపాలన అందించి మంచి పేరు తెచ్చుకోవాలి



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ మంచి అధికారి, కావలి పట్టణ ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలిగించకుండా మంచి ప్రజాపాలన అందించి ప్రజల ప్రశంసలు అందుకుంటారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కావలి మున్సిపల్ కమిషనర్‌ను వైసిపి నేతలతో ఎమ్మెల్యే కలిసారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌కు ఇక్కడి పరిస్థితులు, సమస్యలు తెలియజేయడం జరిగిందన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు మురికి కాలువల్లో నీటి పారుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ద చూపించాలన్నారు. పట్టణంలో విద్యుత్ దీపాల సమస్య లేకుండా చేయాలన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో 40 వార్డులు వున్నాయన్నారు. దాదాపు లక్షా 37 వేల మంది పైచిలుకు పట్టణ జనాభా వున్నారన్నారు. అంతేకాకుండా చౌదరిపాళెం, ముసునూరు, మద్దూరుపాడు ప్రాంతాలు ఈ మున్సిపాల్టీ పరిధిలోకి వచ్చాయన్నారు. పం దులు, దోమలు లేకుండా అపరిశుభ్రతకు తావు ఇవ్వకుండా ప్రజలకు మెరుగైన వసతులు కల్పించి మంచి కమిషనర్‌గా పేరు తెచ్చుకోవాలన్నారు. 40 వార్డుల్లోని ఇన్‌చార్జులైన వైసిపి నేతలు ఆయా వార్డుల సమస్యల పరిష్కారానికి మీతో కలిసి పనిచేస్తారన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్, డిఇలు ఇద్దరు బదిలీ అయ్యారన్నారు. గ్రూప్ 1 ఆఫీసర్ కిరణ్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారన్నారు. త్వరలో కొత్త డిఇ కూడా వస్తారన్నారు. కమిషనర్ కిరణ్ 40 వార్డులు పర్యటించి సమస్యలపై అధ్యయనం చేయాలన్నారు. ఆయన మున్సిపాల్టీని అన్ని రంగాలలో అభివృద్ధి పథం వైపు నడిపిస్తారన్న నమ్మకం తనకు వుందన్నారు. పట్టణంలో వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గించకుండా కమిషనర్ పాలన సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, షాహుల్ హమీద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కనపర్తి రాజశేఖర్, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి(చందు), గుడ్లూరు మాల్యాద్రి, కోట వెంకట్, కలికి శ్రీనివాసులరెడ్డి, శాంసన్, తోట శ్రీహరి, చేవూరి కిరణ్, కుందుర్తి కామయ్య తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్, సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

## 75వేల గడపలు విజయవంతంగా పూర్తిచేసిన కోవూరు ఎమ్మెల్యే



**కొడవలూరు జూన్ 6 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, గండవరం గ్రామలోని శ్రీ ఉదయ కాళేశ్వర స్వామి కొలువులో 75వేల ఇళ్ల గడపలు పూర్తి చేసుకున్న శుభతరుణంలో కోవూరు నియోజకవర్గం ఎమ్మెలే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలప తిరావు అధ్యక్షతన మంగళవారం శ్రీ ఉదయకాళేశ్వర స్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు పోందేరు, అనంతరం భారిగా వైసీపీపార్టీ కేక్‌ను నియోజకవర్గం నాయకులు, కార్యకర్తల మధ్య పండుగ వాతావరణంలో ఎమ్మెలే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసుల మీద కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గడప గడప మన ప్రభుత్వం విజయ వంతంగా పూర్తి చేయటం సహకరించి వైసీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, జెడ్పీటీసీ సరోజనమ్మ, తహసీల్దారు రమాదేవి, ఎస్పై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్ధసారధి, హౌసింగ్ ఎఇ సురేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఒ వసంతకుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, వ్యవసాయ అధికారి లక్ష్మీ, యవిఆర్ఓ , కార్యదర్శి , గ్రామ సర్పంచ్, మండల వైసిపి నాయకులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కృష్ణపట్నం మొలక పోలేరమ్మకు ఘనంగా పొంగళ్ళు

**ముత్తుకూరు, జూన్6, ప్రభాతవార్త**



కృష్ణపట్నం గ్రామ విలవేలుపు శ్రీ మొలకపోలేరమ్మకు ఘనంగా శంబని వీధి, బలిజవీధి గ్రామస్తులు ఘనంగా పొంగలి నిర్వహించారు. నిలువు రాజు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా బయలుదేరారు. వెళ్లే భక్తుల దారి పొడవునా మజ్జిగ, సుగంధవాటర్‌ను పంపిణీ చేశారు. అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. ప్రతి ఎటా మొలకపోలేరమ్మకు బేరి వీధి, కర్నాల వీధి, పడ మటి వీధి, యాదవ వీధి, పొంగలి పెట్టడం అనవాయి తీ. ఇక్కడ గ్రామస్తులే కాకుండా చెన్నై ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరతాయని భావన ఉండటంతో ఆల యానికి రావడం జరుగుతుంది. ఆలయ నిర్వహణలో వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి అమ్మవారి దర్శన భాగ్యాన్ని కలిగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలి



**కందుకూరు, జూన్6, ప్రభాతవార్త** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అన్నా రు. మంగళవారం కందుకూరు నియోజకవర్గంలోని కందుకూరు మున్సిపాలిటీ, వలేటివారి పాలెం, లింగస ముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల ఎంపీడీవోలు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, మెప్మా సంబంధిత శాఖల అధికారులతో మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం హౌసింగ్ శాఖఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లా డుతూ కందుకూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలలో జరుగుతున్న ఆలసత్వంపై ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తిం చేశారు. ఇకనుంచైనా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలు వేగంగా జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ నెల్లూరు పిడి. నరసింహులు, పబ్లిక్ హెల్త్ ఈఈ అలీ, డిఎల్‌డిఓ పద్మజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, హౌసింగ్ ఇన్‌చార్జి డిఈ శ్రీనివాసరావు, అన్ని మండలాల ఎంపీడీవోలు, విద్యుత్‌శాఖ అధికారులు, అర్డబ్ల్యూఎస్ ఏఈలు మెప్మా, ఏపీఎంలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో ఉద్దేశాన్ని ప్రతి ఉద్యోగి అవగాహన చేసుకుని దానికి అనుగుణంగా విధుల పట్ల బాధ్యతగా నడుచుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి అన్నారు. కోవూరు గ్రామ సచివాలయం-1ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయడమే కాకుండా వాటిని ఆన్‌లైన్‌లో పొందు పరిచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలను పాటించడమే కాకుండా తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలన్నారు. ప్రతి వలంటీర్ కూడా వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ వారంలో 3 రోజుల పాటు తప్పనిసరిగా సచివాలయానికి వచ్చి హాజరు నమోదు చేయాలన్నారు. రికార్డుల నిర్వహణలో అలసత్వం వద్దని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో శ్రీ హరి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్‌నాయుడు, ఉన్నారు.



## సంజీవిని ఆరోగ్యరధంతో వైద్యపరీక్షలు



**ఉదయగిరి జూన్ 6 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజవకర్గం తెలుగుదేశం పార్టీనాయకులు కాకర్ల చారిట బుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ సేవలను ఉదయగిరిలోని మెట్ట ప్రాంత వాసులు కొనియాడుతు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉదయగిరి మండలంలోని ఎర్రబల్లిగడ్డ కాశీనాయన ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన సంజీవిని ఆరోగ్య రధం వద్ద అనారోగ్యంతో ఉన్న గ్రామస్తులు ఉచిత వైద్యపరీక్షలుతోపాటు ఉచిత మందులు పంపీణి కూడా పంపీణి చేశారు.ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి గ్రామంలో కొండ్రెడ్డి బాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో కాకర్ల ట్రస్టు ప్రతినిధులు రైతులకు పవర్‌స్ప్రే పంపులు అందజేశారు.వివిద కార్యక్రమాలతో ప్రజల మనన్నలు పొందుతున్న కాకర్ల సురేష్‌కు ప్రజలు ప్రత్యేక దన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కేశవనారాయణ, పి . ప్రభాకర్‌రెడ్డి,పి మాదవ్‌రావు,మాల్యాద్రి యాద వ్,వెంకటేశ్వర్లు, కొండపనాయుడు,తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యేలు ఆనం, మేకపాటి



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త** మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిని హైదరాబాద్‌లో మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని కావలి నియోజకవర్గానికి రావాలని వారు కోరారు.

## ఎస్‌ఐని కలిసిన గోపిరెడ్డి



**వింజమూరు,జూన్6ప్రభాతవార :** వింజమూరు నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్.కోటిరెడ్డిని మంగళవారం వైసిపి సీనియర్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, యువ నాయకులు మద్దిరెడ్డి వీరారెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌ఐ కోటిరెడ్డిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ గురించి వివరించారు . మండలంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం కాకుండా రాజకీయ పార్టీలన్నీ పోలీసులకు సహకరించాలని ఎస్‌ఐ కోరారు.

## మలేరియా నివారణా మాసోత్సవాలు ప్రారంభం




**వింజమూరు,జూన్6ప్రభాతవార్త:** జాతీయ కీటక జనితవ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మలేరియా నిర్మూలనపై కలిసి అడుగు ముందుకు వేద్దామని సిహెచ్‌సి డిడిఒ శ్వేతా బిల్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిహెచ్‌సి లో మలేరియా నివారణా మాసోత్స వాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా నిల్వ నీటి ప్రదేశాలను అరికట్టి మలేరియా నివారణకు తోడ్పాటును అందించాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆశ, ఆరోగ్యకార్యకర్తలను సంప్రదించి ఆరోగ్యకేంద్రాల వద్ద మలేరియా నిర్ధారణ పరిక్షలు చేయించుకోవాలన్నారు. డెగ్యూ, చికున్‌గున్యా, పైలేరియా తదితర వ్యాధులు దోమల వలన వ్యాపిస్తాయని దోమల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. తద్వారా దోమల అభివృద్ధిని నిరోధించవచ్చన్నారు. రాత్రి సమయాల్లో దోమతెరలు వాడాలని, శరీరాన్ని పూర్తి కప్పి ఉంచే దుస్తులను వాడాలన్నారు. సాయంత్రం సమయంలో తలుపులు, కిటికీలు మూసివేసి దోమలుఇంటిలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు వహిం చాలన్నారు. ల్యాబ్ అసిస్టెంట్ హరీష్‌కృష్ణ, సుల్తాన్‌బేగం, సిబ్బంది గంధం వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్‌ఐని కలిసి బిజెపి నేతలు



వింజమూరు,జూన్6ప్రభాతవార్త: వింజమూరు మండల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్. కోటిరెడ్డిని మంగళవారం బిజెపి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి మండల శాఖ అధ్యక్షుడు దేగా మధు, నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి రంగారావ్‌లు ఎస్‌ఐని కలిసి శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానించారు. బిజెవైఎం ఇన్‌చార్జ్ శ్రీరాం శ్రీనివాసులు, మండల బిజెపి యువమోర్చా అధ్య క్షుడు దినేష్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెంటా రమేష్, ప్రాంతీయ స్వయం సహాయక సంఘాల సీనియర్ నాయకులు రాజా సత్యం, బిజెపి మండల అధ్యక్షుడు దారపునేని వెంగయ్య తదితరులు పాల్గొన్నారు .

## వ్యవసాయాదికారి భాధ్యతల స్వీకరణ



వరికుంటపాడు,జూన్6,ప్రభాతవార్తఃవరికుంటపాడు మండల నూతన వ్యవసాయాదికారిగ వనమ రవికుమార్ మంగళవారం భాద్యతలు స్వీకరించారు.సాదారణ బదిలీలలో భాగంగ కందుకూరు ఎ.డి.ఎ కార్యాలయంలో టెక్నికల్ ఎ.ఒగ పనిచేస్తు వరికుంటపాడుకు బదిలీపై వచ్చారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు రైతన్నలకు అందుబాటులోవుంటు ఆర్.బి.కెల ద్వార అత్యుత్తమ సేవలందిస్తానని చెప్పారు.

## మలేరియాపై అవగాహన కార్యక్రమం



**సీతారామపురం జూన్ 6 ప్రభాతవార్త** మలేరియా వారోత్స వాలలో భాగంగా మంగళవారం సీతారామపురం, ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో కీటకజనితమైన వ్యాధులు మలేరియా,డెంగ్యూ,చికెన్‌గున్యా పై డాక్టర్ స ్వప్నరెడ్డి సూచించారు.మలేరియాపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ఎక్కువగా ఈ సీజన్‌లో వ్యాధులు దోమకాటు వలన సంభవిస్తాయని దోమ కాటునపడకుండా తీసుకోవల్సన జాగ్రత్తలు గురించి ఆమె వివరించారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం ప్రతి ఒక్కరు విధిగా నిర్వహించాలని సూ చించారు. దోమల అభివృద్ధిని నిరోదించాలని ఆమె చెప్పారు.ముఖ్యంగా రాత్రి పూట నిద్రబోయే సమయంలో దోమతెరలు వాడడం శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే దుస్తులు వాడాలని చెప్పారు.ఈకార్యక్రమంలో సిహెచ్‌ఒ మంజులమ్మ, ఎంపిహెచ్ఇఒ ఎస్‌కె మజీద్,ఎంపిహెచ్‌ఒ తిరిపాల్‌రెడ్డి,దుగ్గిరెడ్డి,ఎల్‌టి షభానీ, ఎఎన్‌ఎంలు ,ఆశావర్కర్లు, తదితరులు పాల్గోన్నారు.

## రైతు మోటారుచోరీ

**మనుబోలు,జూన్6,ప్రభాతవార్తః**మనుబోలుకు దక్షిణంగ డొంక పొలాలలో ఉన్న మోటారును గుర్తుతెలియని వ్యక్తులు చోరీకిపాల్పడ్డారు.ఆమోటారు యజమాని అనమాల ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదుచేశాడు.తనపొలంలోవున్న మోటారును సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఈమోటారు చోరీతో తనవ్యవసాయానికి తీవ్ర విఘాతం కలిగిందని మోటారుధర 18వేల రూపాయలు వుంటుందని తెలిపారు.మనుబోలు పొలాలలో మోటారుచోరీలు ఎక్కువయ్యాయని ఇప్పటికే 50మోటార్లవరకు చోరీకిగురయ్యాయని చెప్పారు.ఈమద్య రైతులే కాపుకాచి ఇద్దరు దొంగల్ని పట్టించారని ఐనా నామోగటారు చోరి జరిగిందని వివరించాడు.మోటార్లను దొంగతనం చేసేవ్యక్తులను పట్టుకొని చోరీలు నివారించాలని ఆయన పోలీసులకు ఇజ్ఞప్తిచేశాడు.

## ఉలవపాడు గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులు



**ఉలవపాడు,జూన్6,ప్రభాతవార్త** ఉలవపాడు గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం మొత్తం 54మంది విద్యార్థులు పాల్గొన్నారు.వీరికి ముందుగా నీతికథలు,జాతీయ నాయకులజీవిత చరిత్రలకు సంబంధించిన చదివించిన అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించాఉ.ఇందులో గెలుపొందిన విద్యార్థులకు క్యాంపు చివరిరోజున ప్రముఖులతో బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ క్యాంపును ఏపీజీపి కమిటీ మెంబర్ జే.మహేష్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు.వేసవి శిక్షణా తరగతులు విద్యార్థులకు ఎలాఉపయోగపడుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.గ్రంధాలయంలో చదువుకుంటే మనం సమాజంలో ఎలాంటి ఉన్నత స్థాయిలో రాణించగలమో విద్యార్థులకు ఆదర్శవంతమైన సందేశాన్ని అందించారు.అనంతరం రికార్డులు పరిశీలించి క్యాంపు నిర్వహణ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఉలవపాడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ ఐశ్వర్య తానే స్వయంగా చిన్నారులకు చల్లటి లస్సీ మరియు బిస్కెట్లు పంచిపెట్టారు.వారికి గ్రంధపాలకుడు కోటేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సంయుక్త సంరక్షణలో వున్న చిన్నారికి పుట్టిన రోజు వేడుకలు



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త** కావలి సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న చిన్నారి టి.సాయిదుర్గ జన్మదిన వేడుకలను సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సంస్థ సంరక్షణలో వున్న పిల్లలందరి సమక్షంలో సాయిదుర్గ కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సురేంద్ర మాట్లాడారు. విదేశాల్లో వుంటున్న డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్,రాధ దంపతుల దాతృత్వంతో సంరక్షిస్తున్న ఈ చిన్నారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. చిన్నారి సాయిదుర్గకు తండ్రి లేడన్నారు. ఉన్న తల్లి మతిస్థిమితం లేకుండాపోవడంతో నాన్నమ్మ దగ్గర వుం టుందన్నారు. ఈ పాప పరిస్థితిని డాక్టర్ బెజవాడ రవికుమార్ ద్వారా తెలుసుకున్న విదేశాల్లో వున్న డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్, రాధ దంపతులు సంరక్షణ బాధ్యతలు స్వీకరించారన్నారు. గత ఏడు నెలలుగా ప్రతి నెల ఈ పాప జీవనానికి అవసరమైన నిత్యావసర వస్తువులు, బియ్యం, ప్రతి నెల నగదు పోస్టాఫీసులో జమ చేస్తున్నారన్నారు. నూతన వస్త్రాలు కూడా వితరణ చేశారన్నారు. ఈ చిన్నారిని సంరక్షించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదలకు చికెన్ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ




**కావలి, జూన్ 6 ప్రభాతవార్త** కావలి పట్టణం బుడమగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు మంగళవారం మీ కోసం స్వచ్చంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో చికెన్ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేసి ఆకలి తీర్చారు. అమెరికా నివాసి కట్టా నోయల్‌రాజ్ కుమారుడు అలెన్‌పాల్ పుట్టిన రోజు సందర్బంగా పేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్బంగా రాయపాటి దిలీప్‌కుమార్ మాట్లాడారు. పేదల సమక్షంలో అలెన్‌పాల్ జన్మదిన వేడుకలు జరపడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు, సలహాదారుడు యం.మాలకొండారెడ్డి, సంస్థ ఉపాధ్యక్షులు పి.నవీన్‌కుమార్, జనరల్ కార్యదర్శి ఆవుల మంద శ్రీనివాసులు,కార్యదర్శి డేనియల్‌బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒంగోలు సంతోష్‌కుమార్, నిఖిత్ అలెన్, రాజేష్, ఆరిన్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## చేవూరి గంగయ్యకి డాక్టరేట్ ప్రదానం



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త** కావలి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాలలో అర్ధశాస్త్ర విభాగం పరిశోధనా విద్యార్థి చేవూరి గంగయ్యకి డాక్టర్ ప్రదానం చేశారు. గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన గంగయ్య అర్ధశాస్త్ర విభాగంలో 'గ్రామీణ యువత ఉపాధిపై ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న నైపుణ్యాభివృద్ధి పథకాల ప్రభావం' అనే అంశంపై పరిశోధన చేశారు. అర్ధశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన గ్రంధాన్ని సమర్పించడంతో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం చేవూరి గంగయ్యకు డాక్టరేట్ ప్రదానం చేసింది. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సహ పరిశోధనా విద్యార్థులు మంగళవారం చేవూరిని అభినందించారు.

## గుర్తుతెలియని కారు ఢీకొని ముగ్గురు వ్యక్తులకు గాయాలు



**బుచ్చి జూన్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామం వద్దరోడ్డుపక్కన నడిచి వెలుతున్న ముగ్గురు వ్యక్తులు శేషయ్య,మస్తానయ్య,రమణయ్యలను నెల్లూరు వైపు వేగంగా వెళుతున్న కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. ఆ ముగ్గురని జొన్నవాడ ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. అందులో ఒ వ్యక్తి మృతి చెందినట్లు తెలిసింది. అయితే సంఘటన జరిగిన చాలా సేపు వరకు అంబులెన్స్ వాహనం లేదని బాధితులు వాపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పది రోజుల్లో అదనంగా పది ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు

**బిట్రగుంట, జూన్ 6 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో ఇటీవల కాలంలో విద్యుత్ వినియోగం అధికంగా వుండటంతో అందుకు తగ్గ ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో అవసరమైన చోట్ల గుర్తించి పది రోజుల్లో పది అదనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ ఎఇ నాగూర్‌వలి తెలిపారు. ఇటీవల వేసవి తీవ్రత దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరగడంతో ట్రాన్స్‌ఫారాలపై అదనపు భారం పడి తరచు ట్రాన్స్‌ఫారాలు కాలిపోతున్నాయి. దీంతో వినియోగదారుల నుంచి తీవ్ర వత్తిడి రావడం, వారికిఅసౌకర్యంగా వుండటం, పలుచోట్ల ఆందోళనలు జరగడం గుర్తించి విద్యుత్ సిబ్బంది అవసరమైన చోట్ల వీటిని ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు.

## పేకాట స్థావరాలపై దాడులు

**సంగం జూన్ 6 ప్రభాతవార్త** సంగం మండలం వంగల్లు గ్రామంలో ఎస్‌ఐ నాగార్జునరెడ్డి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి ఐదుబైకులు 2,400 వందల రూపాయాలు నగదు స్వాదీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉండదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిన ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా నివారణ మాసోత్స వాల్లో భాగంగా మంగళవారం ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమ కాటు ద్వారా వస్తుందని, దోమల ద్వారా వచ్చు వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా వలంటీర్లు కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ప్రతి ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్త వారి వారి పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పి. నాగరాజు, సీహెచ్‌వో నర్స మ్మ, పీహెచ్‌ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు దిలీప్, శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## పాఠశాలలకు జగనన్న విద్యాకానుకల పంపిణీ



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జగనన్న విద్యాకానుకలను మంగళవారం ఆయా పాఠశాలలకు పంపిణీ చేసే కా ర్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలకు సంబంధిత సీఆర్‌పీల ద్వారా వాహనాల్లో ఈ జగనన్న విద్యా కానుకలను అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాల తెరిచేలోగా ఈ పంపిణీ కార్యక్రమం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## కోవూరు ఈవోపీఆర్డీగా ఆదినారాయణ



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** జలదంకి మండలంలో ఈవోపీఆర్డీగా పని చేస్తున్న ఆదినారాయణ అక్కడి నుంచి బదిలీ అయి కోవూరు ఈవోపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించారు. కోవూరులో ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న బి. కల్పన పదోన్నతిపై ఎంపీడీవోగా ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

## కోవూరు గృహ నిర్మాణ శాఖ ఏఈగా మాధవయ్య బాధ్యతలు



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం గృహ నిర్మాణ శా ఖ ఏఈగా కలువాయి నుంచి బదిలీ అయి వచ్చిన మాధవయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏఈగా పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డి నెల్లూరు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నాగవల్లి పత్రాలతో పూజలను , అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన పెంచుకోవాల్సి న అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఫాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న మార్పులపై మరింత అవగాహన పెంచుకునేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌కు చెందిన జావిస్ టెక్నాలజీ సంస్థ లీడ్ ఎం. జహీర్ అహ్మద్, డి. వెంకటసాయి, ఈ సదస్సు కు రిసోర్స్ పర్స న్స్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్రకుమార్, టి. సాయిప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బిల్లులు చెల్లించడం లేదంటూ మండల సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన పోట్లూరు సర్పంచ్



గుడ్లూరు,జూన్6,ప్రభాతవార్త బిల్లులు చెల్లించడంలేదంటూ పోట్లూరు సర్పంచ్ సుబ్బరాజు ఆవేదన వ్యక్తం చేయడంతోపాటు ఎమ్మెల్యే ఆదేశించిన విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కేంద్రమైన గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో మండలవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.జగనన్న లేఔట్లు సంబంధించి సీనరేజీ 38లక్షల రూపాయలు మండలానికి రాగా 11పంచాయతీలకు చెందిన వారికి చెల్లించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పోట్లూరులో ఇంటిపైన విద్యుత్ తీగల వెళ్తుండగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ నేటికి విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోలేదని ఆయన వాపోయారు.గతమండలి సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించిన ఈ విషయం నేటికి కూడా పట్టించుకోకపోవడంపై ఆయన మండిపడ్డారు.పాజెర్ల ఎస్టీ కాలనీలో ఎంపీపీ స్కూల్‌కు ప్రహరీ గోడ కట్టాలని రెండు సంవత్స రాల నుండి సర్పంచ్ చెబుతున్నా పట్టించుకోవడంలేదని పిల్లలు బాగా ఇబ్బంది పడుతున్నారని మరోసారి తెలియజేశారు.రావూరు గ్రామంలో రచ్చరుగు దగ్గర వైర్లు డ్యామేజ్ కావడంతో పైపులు దెబ్బతిన్నది అని ఎలక్ట్రికల్ లైన్మెన్ కావాలని సర్పంచ్ అడిగారు ఏ చిన్న సమస్య వచ్చిన ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.ప్రజాప్రతినిధులు ఏ విషయాన్ని అడిగినా సంబంధిత అధికారులు దగ్గర సరైన సమాధానం దొరకపోవడంతో అసహనంతో వెనుతిరిగారు.